ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## టీమిండియా టీ20 ప్రపంచ కప్‌కు సిద్ధం

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచ కప్‌నకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ పొట్టి ప్రపంచ కప్‌నకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన టీం ఇండియా మరోసారి తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భావిస్తోంది. దీని కోసం, రాబోయే 10 మ్యాచ్‌లకు పూర్తిగా సిద్ధమవుతోంది. అంటే, టీ20 ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు స్వదేశంలో 10 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఆ తర్వాత నేరుగా షార్ట్ వరల్డ్ కప్‌లో పాల్గొంటుంది. షార్ట్ వరల్డ్ కప్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. ఇందులో భారత జట్టు లీగ్ దశలో 3 మ్యాచ్‌లు ఆడటం ఖాయం. అలాగే, భారత జట్టు తదుపరి దశకు చేరుకుంటే, మరో నాలుగు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది.

WEDNUSDAY 12TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 222 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 12 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 222 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు
- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు



**హైదరాబాద్, నవంబర్11:** (అక్షరం న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట

➢ మిగతా 2వ పేజీలో..



## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నవంబర్11 :**అక్షరం న్యూస్) అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో

➢ మిగతా 2వ పేజీలో..

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే హవా

**అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ కాంగ్రెస్‌కే మొగ్గు**



**హైదరాబాద్,నవంబర్11** అక్షరం న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఈనెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలుపెవరిదనేదానిపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఇలా ఉన్నాయి. వివిధ సర్వేల ఆధారంగా అక్కడ కాంగ్రెస్ గెలుపు ఖాయమని తేలిపోయింది. అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ముందంజలో ఉండగా బిఆర్ఎస్ రెండోస్థానంలో ఉంది. ఇక బిజెపి అతి తక్కువ ఓట్ల శాతంతో మూడో స్థానంలో ఉంది. చాణక్య స్ట్రాటజీస్ కాంగ్రెస్‌కు 46శాతం, భారత రాష్ట్ర సమితికి 43 శాతం, బిజెపి 6 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. హెచ్ఎంఆర్ సర్వే.. కాంగ్రెస్‌కు 48.3శాతం, భారత రాష్ట్ర సమితికి 43.18శాతం, భాజపాకు 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే .. కాంగ్రెస్‌కు 48.2శాతం, భారత రాష్ట్ర సమితికి 42.1 శాతం, భాజపాకు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది. మొత్తంగా అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం కనిపించింది. దీంతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా

➢ మిగతా 2వ పేజీలో..

# ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి
- సిసిటివి దృశ్యాల ఆధారంగా కారు గుర్తింపు

**న్యూఢిల్లీ, నవంబర్11** అక్షరం న్యూస్) ఢిల్లీ నగరాన్ని కుదిపేసిన ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇక నిందితుడికి సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కారు నడుపుతోన్న వ్యక్తి డాక్టర్ ఉమర్ మహ్మద్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తోన్న ఉగ్ర కుట్రల్లో భాగంగా

➢ మిగతా 2వ పేజీలో..

## బాంబు దాడి నిందితులను వదలబోం

- భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక
- బాధాతప్ప హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్11 :** అక్షరం న్యూస్)దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని

➢ మిగతా 2వ పేజీలో..

# బీహార్‌లో ముగిసిన రెండోదశ పోలింగ్

- అత్యధికంగా 67.14శాతం ఓటు హక్కు వినియోగం
- ఓటేసిన దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు
- కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్

**పాట్నా, నవంబర్11 ::** అక్షరం న్యూస్) బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ముగిసింది. చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని ప్రకటించారు. 20 జిల్లాల పరిధిలోని 122 సీట్లకు మంగళవారం పోలింగ్ జరిగింది. ఈ విడతలో 3.7కోట్ల మంది ఓటర్లకు గాను.. పోలింగ్ సమయం ముగిసే సమయానికి



అత్యధికంగా 67.14శాతం మంది ఓటు

➢ మిగతా 2వ పేజీలో..

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోయిస్టుల మృతి**

**రాయపూర్,నవంబర్11 :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు

➢ మిగతా 2వ పేజీలో..

## వరదబాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

**రూ.12.99 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు**



**హైదరాబాద్,నవంబర్ 11 :** అక్షరం న్యూస్) మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99

➢ మిగతా 2వ పేజీలో..

## నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

- తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ విజయం
- క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనించాం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా



**హైదరాబాద్,నవంబర్ 11 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ తిరుగులేని ఆధిక్యంతో

## ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ఆందోళనకర విషయాలు

- ఉగ్రవాద కార్యకలాపాలకు నిధుల సేకరణ
- పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్ కీలక పాత్ర

**న్యూఢిల్లీ,నవంబర్ 11 :** ఢిల్లీ పేలుళ్ల ఘటన తీరుతెన్నులతో దర్యాప్తు సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విద్యావంతులు అతివాదం వైపు మొగ్గు చూపుతున్న వైనంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఫరీదాబాద్ ఉగ్రకుట్ర భగ్నం తరువాత ఢిల్లీ ఎర్రకోట సమీపంలో పేలుళ్లు సంభవించిన విషయం తెలిసిందే. ఇక ఫరీదాబాద్‌లో పలువురు ఉగ్రవాదుల అరెస్టు అనంతరం డా.ఉమర్ అప్రమత్తమై ఢిల్లీలో కారుతో ఆత్మాహుతి దాడికి దిగాడని పోలీసులు భావిస్తున్నారు. ఇక ఫరీదాబాద్ ఉదంతంలో పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్.. ఉగ్రవాదులకు నిధుల సేకరణలో కీలకంగా వ్యవహరించినట్టు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం

➢ మిగతా 2వ పేజీలో..



# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

**మొదటిపేజీ తరువాయి...**

అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థీవ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అంది శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# వరదబాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

**మొదటిపేజీ తరువాయి...**

మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ‑ూగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

**మొదటిపేజీ తరువాయి...**

డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు.

ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

**మొదటిపేజీ తరువాయి...**

విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# బీహార్‌లో ముగిసిన రెండోదశ పోలింగ్

**మొదటిపేజీ తరువాయి...**

హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తొలి విడతలోనూ రికార్డు స్థాయిలో 65.9శాతం పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలోనే ఈసారి అత్యధిక పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు 67.14 శాతం పోలింగ్ నమోదు అయింది. కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్ నమోదు అయింది. కతిహార్‌లో 75.23 శాతం, పూర్ణిమలో 73.79 శాతం, సుపౌల్‌లో 70.69 శాతం, పూర్వీ చంపారణ్‌లో 69.31 శాతం పోలింగ్ నమోదు అయింది. కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప పోలింగ్ శాతం నమోదు అయింది. నవాడలో 57.11 శాతం, రోహ్తాస్‌లో 60.69 శాతం, మధుబణిలో 61.79 శాతం, అర్వాల్‌లో 63.06 శాతం పోలింగ్ నమోదు అయింది. ఇక, ఎన్నికలు జరిగిన 122 స్థానాల్లో వివిధ ప్రధాన పార్టీల నేతలతో సహా 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 2000లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 62.57శాతం నమోదు కాగా.. ఇప్పటివరకు ఇదే గరిష్ఠం. లోక్‌సభ ఎన్నికల విషయానికొస్తే.. 1998లో అత్యధికంగా 64.6శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# మొంథా తుపాన్ నష్టం నుంచి గట్టెక్కించండి

- **ఆంధ్రప్రదేశ్‌కి అదనపు నిధులు కేటాయించండి**
- **కేంద్ర మంత్రి చౌహాన్‌కు చంద్రబాబు వినతి**
- **గంటపాటు ఇరువురు నేతల చర్చలు**

అమరావతి,నవంబర్11 ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీడీఎంపీ స్కీం కింద ఆంధ్రప్రదేశ్‌కి అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు గంటపాటు వీరి సమావేశమైయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్ తదితర అంశాలపై వీరిరువురు చర్చించారు. మొంథా తుపాన్ వల్ల జరిగిన నష్టాన్నికేంద్ర మంత్రి చౌహన్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఇక మైనర్ ఇరిగేషన్ కింద సాగు చేసే రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సహకారించాలని చౌహన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి మొత్తం రూ.695 కోట్లు ఇవ్వాలని ఆయనను సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద తోతాపూరి రైతులకు ఇచ్చిన మద్దతు ధరలో కేంద్ర ప్రభుత్వ వాటాను సైతం విడుదల చేయాలన్నారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వ వాటా కింద ఇవ్వాల్సిన రూ.100 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. గుంటూరు పర్యటనకు వచ్చిన

నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. అమరావతిలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పర్యటించారు. నల్లపాడు లయోలా స్కూల్‌లో ఆయన పైలాన్ ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా వెంగళాయపాలెం చెరువు వద్ద రూ. 1.20 కోట్లతో చేసిన అభివృద్ధి పనులని శివరాజ్ సింగ్ చౌహన్ పరిశీలించారు. అనంతరం వెంగళాయపాలెం చెరువును కేంద్ర మంత్రి చౌహన్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. పురాతన వెంగళాయపాలెం చెరువుని అత్యాధునికంగా పునరుద్ధరించారన్నారు. వెంగళాయపాలెం చెరువు ద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. వెంగళాయపాలెం చెరువు ద్వారా పశువులకు తాగునీరు లభిస్తుందని పేర్కొన్నారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి ఈ చెరువుని వినియోగించుకోవచ్చని సూచించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్.. ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహన్‌తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్ మొక్కలు నాటారు.

# ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

**మొదటిపేజీ తరువాయి...**

అరెస్టయిన వారిలోను వైద్యులు ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు మంత్రులు, అధికారులు దీనిని ఉగ్ర ఘటనగా పేర్కొన్నప్పటికీ.. చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. అయితే భయంతో ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న 8 మందిని అరెస్టు చేసినట్లు సోమవారం జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలోని మహిళా డాక్టర్ షాహిన్ సోమవారం లఖ్‌నవూలో అరెస్టు కాగా ఆమె కారు నుంచి ఏకే-47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. మరోపక్క గుజరాత్‌లో భారీ ఉగ్ర కుట్రకు ప్రయత్నించిన సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ కూడా ఒక డాక్టర్ కావడం గమనార్హం. ఈ పరిణామాల వేళ ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. తన సహచరుల అరెస్ట్, బాంబు తయారీలో వాడే పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెందిన అతడు ఈ పేలుడు పాల్పడి ఉండొచ్చన్న కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు సహా ఆరుగురిని జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉమర్ తల్లి షమీనా భానో, సోదరులు ఆషిక్ అహ్మద్, జాహ్ అహ్మద్, అలాగే ప్లంబర్ అమీర్ రషీద్, ప్రభుత్వ ఉద్యోగి అమీర్ రషీద్ మిర్, బ్యాంకు సెక్యూరిటీ గార్డ్ తారీఖ్ మాలిక్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం ఫరీదాబాద్ ఆయుధాల కేసులో పరారీలో ఉన్న ఉమర్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీల ద్వారా కారు కదలికలను పోలీసులు గుర్తించారు.

# బాంబు దాడి నిందితులను వదలబోం

**మొదటిపేజీ తరువాయి...**

పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ఆందోళనకర విషయాలు

**మొదటిపేజీ తరువాయి...**

ఆమె తెలుసని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో కీలక నిందితుడిగా ఉన్న ముజమ్మిల్‌తో ఆమెకు సంబంధం ఉందని కూడా తెలుస్తోంది. భారత మహిళల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు పాక్ ఉగ్ర సంస్థ జైష్-ఏ- మహమ్మద్ ప్రయత్నాలతో డా.షాహీన్ అతివాదంవైపు మళ్లినట్టు తెలుస్తోంది. ఇతర మహిళలను తమ కార్యకలాపాల్లో చేర్చుకునేందుకు కూడా ప్రయత్నించినట్టు సమాచారం. తమ ఉగ్ర కార్యకలాపాల కోసం నిందితులు దాదాపు రూ.45 లక్షలు సేకరించినట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ అంశంలో డా. షాహీన్ కీలకంగా వ్యవహరించింది. డాక్టర్‌గా తనకున్న నేపథ్యం, పరిచయాల మాటున ఆమె నిధుల సమీకరణకు సహకరించింది. సంక్షేమ కార్యక్రమాల మాటున ముజమ్మిల్, ఉమర్, షాహీన్ మధ్య వైద్య సీక్రెట్‌గా సమాచార మార్పిడి జరిగినట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమాల మాటునే వారు నగదు అక్రమ రవాణా కార్యకలాపాలను కప్పిపుచ్చారు. ఇక అల్ ఫలాలా నెట్వర్క్‌తో డా.షాహీన్‌కు ఉన్న సంబంధంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు సంస్థలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

**మొదటిపేజీ తరువాయి...**

పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 11/అక్షరం న్యూస్ :

హుజరాబాద్ పట్టణంలోని గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న హుజురాబాద్ పట్టణం కరాటే విద్యార్థులు కాజీపేట లోని ఎజిఆర్ గార్డెన్స్ లో శోటోకాన్ కరాటే డు అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని వివిధ కేటగిరీలలో 6 గోల్డ్ మెడల్స్ , ఒక సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను హుజురాబాద్ పట్టణంలో నీ స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఘనంగా సన్మానించి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే మాస్టర్ జలీల్ కృషిని కొనియాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీలలో గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కరాటే పిల్లల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వతను పెంపొందించి వారిలో సామాజిక స్పృహతో పాటు జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణతో కూడిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు వారు ధైర్యంగా ముందడుగు వేయగలుగుతారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ గణేష్, న్యూ కాకతీయ మోడల్ స్కూల్ డైరెక్టర్ గోపాల్, మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, పటేల్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఎండి ఖలీద్ హుస్సేన్ గోస్కుల మధు గోస్కుల నాగమణి మైనార్టీ నాయకులు ఎండి తౌసి క్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్‌గా కొండి సతీష్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్

బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్‌గా జిల్లా కేంద్రం రంగంపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, సామాజిక ఉద్యమ కారుడు కొండి సతీష్‌ను నియమించినట్లు జిల్లా చైర్మన్ దాసరి ఉష తెలిపారు. ఈమేరకు మంగళవారం సతీష్ కు ఉష నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. జిల్లాలోని వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలను కలుపుకొని సమిష్టిగా పోరాడుతామన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టే విధంగా ప్రత్యేక కార్యాచరణతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలను సంఘటితం చేస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడేవిధంగా బీసీ జేఏసీ పనిచేస్తుందని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో జిల్లా వైస్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ ఛైర్మెన్ జాజుల శ్రీనివాస్, జిల్లా చైర్మన్ దాసరి ఉషలకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు

# పేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్

లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి అల్లం శ్రీహర్షిణి కి పుస్తకాల కొరకు 15000/- రూపాయల పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా . వెంకటేశ్వర్ రావు ఆర్థిక సహాయం అందజేశారు. బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని అల్లం శ్రీహర్షిణి గత సంవత్సరం నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రభుత్వ వైద్య కళాశాల, మంచిర్యాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో చేరింది. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారి కుటుంబం అమ్మాయికి బుక్స్ కొనుగోలు చేయుట కొరకు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి యొక్క చార్టర్ ప్రసిడెంట్ పూర్వ లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ డా . వెంకటేశ్వర్ రావు ను సహాయం ఆర్థించగా వారు లయన్స్ భవన్ అప్పన్నపేట లో 15,000/- రూపాయలను అందించారు.

ఈ కార్యక్రమంలో రిజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక్, క్లబ్ ప్రసిడెంట్ బోడకుంట రాంకిషన్, సెక్రెటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ కళాషికం మహేందర్ రావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# జమ్మికుంట మైనారిటీ స్కూల్లో ఘనంగా మైనారిటీ వెల్ఫేర్ డే కార్యక్రమం



కరీంనగర్ /జమ్మికుంట/ నవంబర్ 11/అక్షర న్యూస్:

మైనారిటీ వెల్ఫేర్ డే నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా జమ్మికుంట( ఇందిరానగర్)కు చెందిన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ 1 పాఠశాలలో మంగళవారం రోజున మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, జన్మదినం రోజును పురస్కరించుకొని నవంబర్ 11న నేషనల్ ఎడ్యుకేషనల్ డే ను ఘనంగా ప్రిన్సిపల్ నాధియా ఫర్నాజ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య కళలతో ఆటపాటలతో పలువురిని ఆలకించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో జిల్లా మరియు రాష్ట్రంలో పథకాలు సాధించిన విద్యార్థులకు విద్యలో మండల టాపర్లకు జిల్లా టాపర్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, జమ్మికుంట ఖురేషి మజీద్ అధ్యక్షులు ఎండి జాకీర్, ముఫ్తి మాసూం సహాబ్, ఎండి చాంద్, జయభారతి స్కూల్ కరస్పాండెంట్ ప్రతాప్ రెడ్డి,లతోపాటు ఉపాధ్యాయురాల్లు విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాల్వంచ లో సిపిఐ జిల్లా స్థాయి మీటింగ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/11 నవంబర్/ అక్షరం న్యూస్ :

సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల-పట్టణ కార్యదర్శుల సమావేశం బుధవారం పాల్వంచ కేఎల్ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డులోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నిర్మాణ బాధ్యుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ వంద సంవత్సరాల వేడుకలు, రాష్ట్ర, జిల్లా ప్రచార జాతాలు, పైలాన్ల ఏర్పాటు, జనసమీకరణ, జనసేవాదళ్ క్యాంపుల నిర్వహణ, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సభ్యత్వం, పునరుద్ధరణపై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

•టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



హైదరాబాద్/ గాంధీభవన్ /11 నవంబర్/ అక్షరం న్యూస్:

స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావు ,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక భూమికను వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను, పోరాట పటిమను నవ సమాజానికి తెలిసేలా చాటి చెప్పాలన్నారు.

# బాంబు స్క్వాడ్ సోదాలు ముందు జాగ్రత్త చర్యలో పెద్దపల్లి పోలీసులు

•ఎర్రకోట బ్లాస్ట్ తర్వాత రద్దీ ప్రదేశాల్లో విస్తృత తనిఖీలు



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 11 అక్షరం న్యూస్!

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబ్ బ్లాస్ట్ ఘటన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి పట్టణంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో బాంబ్ స్క్వాడ్ బృందాలు బస్టాండ్, రైల్వే స్టేషన్, కూరగాయల మార్కెట్ వంటి రద్దీ ప్రాంతాల్లో బాంబు తనిఖీలు నిర్వహించాయి.ఈ సందర్భంగా డీసీపీ కరుణాకర్ మాట్లాడుతూ, “నిన్న ఢిల్లీలో జరిగిన పేలుడు నేపథ్యంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశాం. పెద్దపల్లి పట్టణంలోని అన్ని రద్దీ ప్రదేశాల్లో బాంబు స్క్వాడ్‌తో సమగ్ర తనిఖీలు జరుగుతున్నాయి. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు, బ్యాగులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి” అని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారమే భద్రతా పరిరక్షణలో కీలకమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడికి ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్

నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన బాంబు బ్లాస్ట్ లకు నిరసిస్తూ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ లిదుగ్యల ప్రదీప్ కుమార్‌లి ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన అనేది ఢిల్లీ మరియు భారత దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రింది లోన్ చేసినది ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా ప్రగడ సాంభూతిని తెలియజేస్తుంది గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని మేము బిజెపి నుండి ప్రార్థిస్తున్నాం సాయంత్రం ఢిల్లీ ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన భారీ పేలుడు ఘటన కు కారకులు ఉగ్రవాదులే భారతదేశంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న సేవలకు గాను ప్రజలలో బిజెపి ప్రభుత్వానికి మరియు మోడీకి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక అలాగే ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జీర్ణించుకోలేని ఉగ్రవాదులు మోడీ వ్యతిరేకులు ఈ కుట్రకు పన్నాగం పన్నారు. ఈ ఘటన మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.ఆ బాంబు బ్లాస్టులో వాడిన కారు కొన్న మొదలు నుండి చేతులు మారుతూ చివరికి బాంబ్ బ్లాస్ట్ అయ్యే వరకు చేతులు మారిన ప్రతి ఒక్కరు కూడా ఒక వర్గానికి చెందిన వ్యక్తులే ఇది పక్కా మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవాస్పాలు చేయడానికి ఉగ్రవాదులు పడిన కుట్రగా మేము భావిస్తున్నాం. ఉగ్రవాద దేశాలు ఉగ్రవాదులు ఒకటైన ఈ మోడీ నేతృత్వంలోని భారతదేశాన్ని ఏం చేయలేరని ఉగ్రవాదులను హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు తంగేడ రాజేశ్వరరావు పోల్సని సంపత్ రావు ఈర్ల శంకర్ వొళ్లే తిరుపతి మేకల శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ రాజం మహాంతకృష్ణ ఎర్రోల్లా శ్రీకాంత్ పురెళ్ల రాజేశం ఉప్పు కిరణ్ ముంజ రాజేంద్రప్రసాద్ పట్టణ మండల ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్ బోలవేనా సురేందర్ మామిడి ఉమేష్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్ సబ్బు మల్లయ్య శివయ్య కార్యదర్శులు పోగుల రాజు శ్రీధర్ శిలారపు మహేష్ పడాల శ్రీనివాస్ మధుకరణ్ అంజి వంశీ కుమార్ లక్కీ వినయ్ వంశీ అజయ్ సిద్దు రమేష్ అనుదీప్ శేఖర్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ అంశాలపై అవగాహన సదస్సు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 11 అక్షరం న్యూస్:

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికారులకు, ఉద్యోగులకు మంగళవారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ.క్లబ్ నందు సింగరేణి కార్పొరేట్ హెచ్.ఆర్.డి.విభాగం వారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ అంశాలపై అవగాహణ సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సును రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై ప్రారంభించారు.దీనిలో భాగంగా కార్పోరేట్ ఐ.టి. విభాగం డి.జి.యం. ఎం. శ్రీనివాస రావు, ఐ.టి మేనేజర్ డి.ఎస్.నానపెర్నాన్ వీస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ అంశాలపై చక్కని అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్నటువంటి సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరూ వీటి గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.రోజు రోజుకు అందుబాటులోకి వస్తున్న సాంకేతికతతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రతి రోజు సైబర్ నేరస్తుల చేతిలో అమాయక ప్రజలు మోసానికి గురవుతున్నారని, దీనికి కారణం వారికి సరైన అవగాహన లేకపోవడమే అన్నారు. ప్రతి ఒక్కరు కూడా కంపెనీ విలువైన విషయాలు గాని లేదా వారి నగదు సంబంధించి పర్సనల్ డేటా ను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. కంపెనీలో సైబర్ సెక్యూరిటీ అమలు పరచటం ద్వారా కంపెనీ బిజినెస్ పెరుగుతుందని, విలువైన సమాచారాన్ని గోప్యంగా ఉంచవచ్చునని,తద్వారా కంపెనీకి మంచి పేరు వస్తుందని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సింగరేణి సంస్థ కుడా సైబర్ సెక్యూరిటీ పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి. శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఐ.టి.అధికారిని ఆర్.రాజేశ్వరి లతో పాటు వివిధ గనుల విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కవి రచయిత నూనె రాజేశంకు ఘన సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా)నవంబర్ 11 అక్షరం న్యూస్:

కరీంనగర్ ఫిలీమ్ భవన్ లో శ్రీ గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో దూడపాక శ్రీధర్ అధ్యక్షతన కవి రచయిత నూనె రాజేశం కు ఘన సన్మాన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కవులు రచయితలు పాల్గొని దూడపాక శ్రీధర్ వాళ్ళ తల్లి స్మారకార్థం రాసిన కవిత గీతాలు పద్యాలను కవులు రచయితలు రాసి ఆలపించారు. అందులో భాగంగా కవి రచయిత నూనె రాజేశం ముదిరాజ్ పాల్గొని కవిత రాసి కవిత గానం చేశారు. అనంతరం కవులతో పాటుగా రచయితలు నిర్వాహకులు దూడపాక శ్రీధర్ అధ్యక్షతన ముఖ్య అతిథి కవి శత గ్రంధకర్త వైరాగ్యం ప్రభాకర్, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, తుమ్ నర్సయ్య, జిల్లా వ్యాఖ్యత అదనపు కలెక్టర్ సిసి తదితరుల చేతుల మీదుగా నూనె రాజేశంను శాలువా, ప్రశంస పత్రం, కీర్తి కిరీటంతో నూనె రాజేశం పేరు లికించిన పెన్ను తొ ఘనంగా సన్మానించారు. అనంతరం కవులు రాసిన కవితలను ముద్రించిన పుస్తకాలు ప్రతి కవికి రెండు పుస్తకాలు ప్రశంస పత్రం అందజేసి శాలువాతో ఘనంగా అందరిని సత్కరించారు.

## 15, 16న సీఐటీయూ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలకు కార్మిక లోకం తరలిరావాలి.లి లిబిబివేల్పుల కుమారస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఈనెల 15 16 పెద్దపల్లి లో జరిగే సిఐటియు జిల్లా నాలుగో మహాసభలను ప్రచారం చేస్తూ మంగళవారం సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్ పోర్ట్ కార్మికులు,మిన్సిపల్ కాంట్రాక్టు కార్మికుల అడ్డాలపై కరపత్రాలు. విడుదల చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ సీఐటీయూ జిల్లా 4వ మహాసభలు ఈనెల 15,16 తేదీల్లో పెద్దపల్లి ఎం.బి.గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సీఐటీయూ అనుబంధ యూనియన్ల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,రాష్ట్ర ఉపాధ్యక్షులుఎస్.వీరయ్య, భూపాల్ గార్లు హాజరవుతున్నారు.ఈ మహాసభల్లో గడిచిన మూడు సంవత్సరాల ఉద్యమాలు,పోరాటాలు, సాధించిన విజయాలు సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ సమరశీల పోరాటాలు నిర్వహించడం జరుగుతుందనిఅన్నారు .ఈకార్యక్రమంలో ఉపేందర్,రవీందర్, రాజు ,రవి,ఓదెలు ,స్వప్న,సంధ్య,దీక్ష కుమారి,శాంతి, ప్రసాద్,వసంత,మదు,రాజేందర్, కోమల ,కుమార్,సుధాకర్, ఐలక్క,చెంద్రయ్య,శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ సిబ్బంది రోగులకు రిపోర్టులు సకాలంలో అందించాలి

•పాల్వంచ సిహెచ్సి, యుఎఫ్‌డబ్ల్యుసినీ సందర్శించిన జిల్లా డీఎం.హెచ్.ఓ తుకారం రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 11/అక్షరం న్యూస్: ల్యాబ్ సిబ్బంది రోగులకు రిపోర్టులు సకాలంలో అందించాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. పాల్వంచలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిహెచ్సి ,యుఎఫ్‌డబ్ల్యుసి లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి రికార్డులను పరిశీలించి, వైద్య సేవల నాణ్యతపై అక్కడికి వచ్చే రోగులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం సిహెచ్సిలోని వార్డులు, ల్యాబ్ విభాగాలను పరిశీలించి, రోగులకు రిపోర్టులు సకాలంలో అందించాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం అత్యవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ సుకృత, డిపిఎమ్ఓ మోహన్, సిహెచ్ఓ సొమ్ము, కనకదుర్గ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసు సిబ్బందికి వ్యక్తిగత భద్రత, స్వీయ క్రమశిక్షణ ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమం

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరం ప్రజా సేవలో, నేర నిరోధక కార్యక్రమాల్లో నిమగ్నమై అధిక పని ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, చెడు అలవాటు వంటి కారణాలతో కొంతమంది సిబ్బందిలో మానసిక ఆందోళన, నిస్పృహ పెరగడంతో, పోలీసు సిబ్బందిలో వ్యక్తిగత భద్రతా ప్రమాణాలు, మానసిక స్థైర్యం, స్వీయ క్రమశిక్షణ, మరియు విధి నిర్వర్తనలో ప్రవర్తనా నియమావళి పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోలీస్ కమీషనర్ ప్రత్యేక చోరువతో వైద్య నిపుణులు సహాయం తో అవగాహన కార్యక్రమం కమీషనరేట్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులు హాజరై సిబ్బంది తో మాట్లాడారు.



సీపీ మాట్లాడుతూ....పోలీసు సిబ్బంది విధి నిర్వర్తనలో శారీరక, మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రశాంతత, సహనం పాటించడం, సహచరుల మధ్య పరస్పర గౌరవం, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం వ్యవహరించాలన్నారు. పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే వ్యక్తిగత స్థాయిలో క్రమశిక్షణ, ప్రవర్తనా ప్రమాణాలు అత్యంత అవసరమని సూచించారు.



ఒత్తిడి, నిరాశ, నిస్పృహలను ఎదుర్కొనే పద్ధతులు, ఆత్మహత్య ఆలోచనలు రాకుండా మానసిక బలాన్ని పెంపొందించే మార్గదర్శకాలు సిబ్బంది మధ్య పరస్పర సహకారం కౌన్సిలింగ్ ప్రాముఖ్యత, సేవా స్ఫూర్తి, కుటుంబ సమతౌల్యం, మరియు వ్యక్తిగత సంతోషం మరింత మెరుగుపడుతుందని, స్వీయ క్రమశిక్షణ, ఆచరణలో సమన్వయం, వ్యక్తిగత జీవనశైలి మరియు కుటుంబ సమతుల్యత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సలహాలు అందించారు.

ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఎంవి ఐ సంతోష్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సైకాలజిస్ట్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో "చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం"భారీ బైక్ ర్యాలీ





• గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 11/అక్షరం న్యూస్:

ప్రభుత్వ నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా,వారికి అవగాహన కల్పించడం, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ, విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే పీడియాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో 1000 మందికి పైగా స్థానికులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్సై రమాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం గెలుచుకున్న జయ సాయి చరణ్, సాయి వైష్ణవి,





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వరంగల్ లో గురు షాటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ లో గోదావరిఖని కి చెందిన డ్రాగన్ షాటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సాధించినట్టు క్లబ్ వ్యవస్థాపకుడు కరాటే మాస్టర్ పసునూటి చందు తెలిపారు. సీనియర్ బాలుర బ్రౌన్ బెల్ట్ స్పరింగ్ ,కాటా విభాగంలో టింగు,జయసాయి చరణ్ బంగారు పతకం గెలుపొందారు, అలాగే జూనియర్, సబ్ -జూనియర్ కాటా స్పరింగ్ విభాగల్లో, పసునూటి రియాన్ష్, ఆయన్ష్ టింగు,సాయి వైష్ణవి, వాసికర్, గాధర్ల సహస్ర, భవాని, స్పందన, తాన్వి కృష్ణ, యం. డి రేహన్, యం. డి జైన్, స్మితేష్, సుహీరా అన్వా, అనన్య, సాయి రోషన్, అక్షయ్, అభిషేక్, సాత్విక్ నందన్, భార్గవ రామ, రోనీత్ కుమార్, నందిని రాజ్,

బంగారు, వెండి, కంస్య, పతకాలు సాధించారు

అలాగే టోర్నమెంట్ లో ఓవరల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు.. విజేతలను డబ్ల్యూ ఎఫ్ ఎస్ కె ఓ తెలంగాణ చీఫ్ వి. చంద్రశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు

# గోదావరిఖని చౌరస్తాలో కవి అందెశ్రీ కి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

తెలంగాణ సాహిత్యలోకానికి కెరటం, ప్రజల మనసులను కదిలించిన గాయకుడు అందెశ్రీ మరణం పట్ల లోతైన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు గట్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో, కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా బొంతల రాజేష్, గట్ల రమేష్ మాట్లాడుతూ ం"అందెశ్రీ తెలంగాణ గీతంతో ప్రజల్లో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించారు. ఆ గొంతు తెలంగాణ ఆవిర్భావానికి ప్రాణం పోసింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎల్లప్పుడూ కళాకారులను, ప్రజల భావజాలాన్ని కాపాడుతుంది",వారు లేని లోటు తెలంగాణ సమాజంలోనే కాదు, యావత్ సాహిత్య లోకానికి తీరని లోటని,వారు ఏ లోకంలో ఉన్నా, వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామనిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, పాతపెల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు,నాయకులు ఎండీ. ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్, ఈదునూరి హరిప్రసాద్, బొమ్మక రాజేష్, ధూళికట్ట సతీష్, కౌటం సతీష్, దాసరి సాంబమూర్తి, కొప్పుల శంకర్, బాలరాజ్ కుమార్, దొంత శ్రీనివాస్, పంజా శ్రీనివాస్, జెట్టి రమేష్, చెరుకు బుచ్చిరెడ్డి,ఇండ్ల ఓదెలు, కళ్యాణి సింహాచలం, కుంట సది, చొప్పరి శ్రీనివాస్, బూర్ల శ్రీనివాస్, మాలెం మధు, సమ్మెట స్వప్న, దొంతుల కిరణ్, ఆడెపు దశరథం, నాగభూషణం, గుండేటి శంకర్, సన్నీ భాయ్,కెంగర్ల కుమార్, ఫజల్ బేగ్, సిరాజ్, కనుకుంట్ల అశోక్,ఆడెపు రవి, పాతపెల్లి మల్లయ్య, అడప కృష్ణ, పులి రమేష్, సొల్లు రామస్వామి,మరియు యువకులు, బీసీ విభాగం కార్యకర్తలు పాల్గొని, అందెశ్రీ స్ఫూర్తిని కొనసాగించాలనే ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

- దేశ ఆర్థిక అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ విశేషంగా తోడ్పడింది బ్యాంక్ మేనేజర్: పుప్పాల హరిబాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 11 /అక్షరం న్యూస్‌బీ ప్రభుత్వ రంగ ప్రముఖ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం కొత్తగూడెం సూపర్ బజార్ నందు ఘనంగా జరుపుకుంది. యూనియన్ బ్యాంక్ ను 1919 లో స్థాపించడం జరిగింది.మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో 1966 లో స్థాపించడం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం ప్రధాన శాఖలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి శాఖ మేనేజర్ పుప్పాల హరిబాబు అధ్యక్షత వహించారు. యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక వేడుకల్లో ముఖ్యఅతిథిలుగా బానోత్ లాలు , ఎం. హనుమంత రావు , సత్యనారాయణ, మురళి మరియు బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొని బ్యాంకు స్థాపకుల సేవలను స్మరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ మేనేజర్ పుప్పాల హరిబాబు మాట్లాడుతూ బ్యాంక్ స్థాపననాటి నుంచి దేశ ఆర్థిక అభివృద్ధికి విశేషంగా తోడ్పడిందని తెలిపారు. ప్రజల విశ్వాసం యూనియన్ బ్యాంక్‌కి ప్రధాన బలం అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విస్తరించిన శాఖలతో, ఆధునిక డిజిటల్ సేవలతో కస్టమర్లకు సమర్థవంతమైన సేవలందించేందుకు బ్యాంకు కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ప్రజలకు ఆధునిక ఆర్థిక సదుపాయాలను అందించడంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందంజలో కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న శాఖల ద్వారా కస్టమర్లకు సేవింగ్, కరెంట్ అకౌంట్లు, రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ వంటి విభిన్న సేవలు అందిస్తోంది.

.ఈ సందర్భంగా ఖాతాదారులను, బ్యాంక్ లో విశేష సేవలందించిన సిబ్బందిను. శాలువ కప్పి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బ్యాంకు సిబ్బంది బానోత్ హుస్సేన్, ఎన్. మణికంఠ, డి. భాగ్యశ్రీ, పి. నాగేంద్రబాబు, బి.ప్రసన్న కుమారి, బి.మధు, పీవీ.రావు, కే. మల్లేష్, ఏ. శివప్రసాద్ , బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-11 అక్షరం న్యూస్‌బీ

ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలు పై కేజీబీవి , ఆదర్శ పాఠశాలలు, టి.ఆర్.ఐ.ఈ.ఎస్ హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి కేజీబీవి, ఆదర్శ పాఠశాలలో 100 శాతం విద్యార్థులకు హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు మంజూరు చేసే సెలవుల వివరాలు కూడా ఆన్ లైన్ లో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఖాన్ అకాడమీ కోర్సును జిల్లాలో ఉన్న అన్ని కేజిబీవి, ఆదర్శ పాఠశాలలో 6 నుంచి ఇంటర్ వరకు అమలు చేస్తున్నామని అన్నారు. జేఈఈ, నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యే 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు ఫిజిక్స్ వాలా యాప్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉన్నత తరగతి చదివే పిల్లలందరూ 100 శాతం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సులలో రిజిస్టర్ అవుతూ కోర్సు పూర్తి చేయాలని, పిల్లలకు సంపూర్ణంగా సబ్జెక్టు పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వారం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సు టైం టేబుల్ ఫిక్స్ చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని, ప్రతి ఒక్కరూ రెగ్యులర్ లాగిన్ అవుతూ కోర్సు చేసేలా చూడాలని అన్నారు. కోర్సులు సంపూర్ణంగా చేసేలా అవసరమైన మేర నేట్ కనెక్షన్ అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్, జ్ఞాన మార్గదర్శకుడు: డాక్టర్ షకీల్

మద్నూర్ / నవంబర్ 11 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒక దార్శనికుడు, యోధుడు, కవి, రచయిత, జర్నలిస్ట్, విద్యావేత్త, నిర్వాహకుడు మరియు బహుభాషావేత్త, స్వతంత్ర భారతదేశంలో విద్య, సైన్స్ మరియు కళల అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆయనకు భారతరత్న అవార్డు లభించింది. నవమానవాది అయిన ఆయన బాల్యం నుండే సాహిత్యం, తత్వశాస్త్రం, సంస్కృతి, కళ మరియు మానవ విముక్తి ఉద్యమాల చరిత్రపై ప్రత్యేక ఆసక్తిని పెంపొందించుకోవడం ద్వారా భారతీయ విద్య అభివృద్ధికి మార్గదర్శకత్వం వహించారు. 1921లో సహాయ నిరాకరణ ఉద్యమం, 1930లో శాసనోల్లంఘన ఉద్యమం మరియు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో, ఆయన విభజన ధోరణులను మరియు నాయకత్వంలో తేడాలను నివారించి, విభిన్న ఆకాంక్షలతో ఉద్యమ శక్తులను ఐక్యత వైపు నడిపించారు. తన ఉద్యమ సమయంలో 11 సంవత్సరాలు జైలులో గడిపిన ఆజాద్, తన మాతృభూమి విముక్తి పోరాటంలో చిరస్మరణీయమైన పాత్ర పోషించారు. ఆయన లౌకికవాదానికి చిహ్నంగా మారారు. 1947-52 వరకు విద్యా మంత్రిగా, 1952-58 వరకు విద్య, సహజ వనరులు మరియు సైన్స్ మరియు టెక్నాలజీ మంత్రిగా మరియు 1956లో యునెస్కో అధ్యక్షుడిగా పనిచేసిన ఆజాద్, విద్యాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేశారు.

అనేక వెర్షన్లు

విదేశీ పాలకుల అవసరాలకు ఉపయోగపడే విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చడానికి, విద్య యొక్క పునాదులను విప్లవాత్మకంగా మార్చడానికి మరియు దేశీయ వనరులు మరియు అవసరాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విద్యా వ్యవస్థను నిర్మించడానికి, అతను నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసి వాటి సిఫార్సులను అమలు చేశాడు. బి.జి. ఖేర్ కమిటీ (1947) సిఫార్సులకు అనుగుణంగా, అతను కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం మరియు రాష్ట్ర బడ్జెట్‌లో 30



శాతం విద్యా రంగానికి కేటాయించాడు. నళిని రంజన్ సర్కార్ కమిటీ (1947) సిఫార్సులకు అనుగుణంగా, అతను సైన్స్ మరియు టెక్నాలజీలో స్వావలంబన సాధించడానికి ప్రతిష్టాత్మకమైన (ఐ.ఐ.టి) లను స్థాపించాడు. అతను స్వామి ముదలియార్ కమిటీ (1952) సిఫార్సులను స్వీకరించాడు మరియు వృత్తి విద్య మరియు క్రీడా విద్యను ప్రవేశపెట్టాడు, పాఠశాల విద్యలో గుణాత్మక మార్పులను తీసుకువచ్చాడు. అతను సైన్స్ పర్యటనలను నిర్వహించాలని సూచించాడు.

రాధాకృష్ణన్ కమిషన్ (1948) సిఫార్సుల ప్రకారం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) ఏర్పడింది మరియు ఉన్నత విద్యా సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఈ సంస్థలు దేశ నాగరికతను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే మేధో నాయకులను గుర్తించి శిక్షణ ఇచ్చాయి, వారికి జ్ఞానాన్ని అందించి, వివిధ రంగాలను నిర్వహించడానికి అవసరమైన నైపుణ్యాలను అందించాయి. అర్హత కలిగిన నిపుణులను తయారు చేయడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన కోరుకున్నారు.


సాంస్కృతిక యోధుడిగా:

ఆయన ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలను ప్రారంభించారు. ఉప్యాయులు విద్యార్థులకు స్నేహితులుగా మరియు మార్గదర్శకులుగా ఉండాలని, జ్ఞానాన్ని అందించి, వ్యక్తిత్వాన్ని నిర్మించాలని ఆయన కోరుకున్నారు. అక్షరాస్యతను పెంచడానికి ఆయన వయోజన విద్యను ప్రారంభించారు. పరిశోధన మరియు అభివృద్ధి కోసం ఆయన శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధన మండలిని స్థాపించారు. దేశవ్యాప్తంగా 50 కి పైగా పరిశోధనా సంస్థలను స్థాపించడం ద్వారా, ఆయన ఆధునిక విద్యా భారతదేశ నిర్మాతగా చరిత్రలో నిలిచిపోయారు. బ్రిటిష్ భారతదేశంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేయబడిన భారతీయ సంస్కృతి, కళ, సంగీతం మరియు సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి ఒక సాంస్కృతిక ఉద్యమానికి ఆయన నాయకుడిగా పనిచేశారు. ప్రజలకు సార్వత్రిక ప్రేమ, అందం మరియు ఆనందాన్ని తెచ్చే సృజనాత్మక వ్యక్తీకరణగా ఆయన కళను నిర్వచించారు. ఆయన స్వయంప్రతిపత్తి కలిగిన ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ మరియు కళా అకాడమీలను వాటి అభివృద్ధి కోసం స్థాపించారు. స్వయంగా సాహిత్య మేధావి అయిన మౌలానా "ఘుబర్-ఎ-ఖర్", "తరుణ్-ఉల్-ఖురాన్", "ఉమీద్ కి సుబా" మరియు అతని ఆత్మకథ "ఇండియా విన్స్ ఫ్రీడం" రాశారు. సామాజిక-ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి ఆజాద్ ప్రవేశపెట్టిన మార్గదర్శక సూత్రాలను పూర్తిగా అమలు చేయడానికి పౌర సమాజం బాధ్యత వహించాలి. అప్పుడే విద్య అందరికీ ప్రజాస్వామ్యబద్ధంగా అందుబాటులో ఉంటుంది మరియు సృజనాత్మక, జ్ఞానోదయం కలిగిన మరియు లౌకిక భారతదేశం సృష్టించబడుతుంది.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం, జాతీయ విద్యా దినోత్సవాన్ని సూచిస్తూ)డాక్టర్ మొహమ్మద్ షకీల్

స్కూల్ అసిస్టెంట్జిల్లా పరిషత్ హై స్కూల్గ్రామం : పోస్నిపేటమండలం : రామా రెడ్డి జిల్లా : కామారెడ్డిమొబైల్ నం. 9014183789.

# ఎన్ టి పి సి విశ్వభారతి విద్యాసంస్థల్లో ప్రారంభమైన బాలల దినోత్సవ వేడుకలు







జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

బాలల దినోత్సవం పురస్కరించుకొని విశ్వభారతి నవోదయ ,సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులతో నవోదయ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకల్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, సెయింట్ జోసెఫ్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ నవోదయ హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మొదటి రోజు డ్రాయింగ్ ,క్రాఫ్ట్ ,స్టోరీ టెల్లింగ్ క్లే మౌల్డింగ్ ,స్పీడ్ రీడింగ్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ నాలుగు రోజులపాటు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమంలో జరుగుతాయని .విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో బాలల దినోత్సవం పేరిట నిర్వహిస్తున్నామని చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ తెలిపారు .ప్రతి పాఠశాల ఒక వేదికగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని అందరి విద్యార్థులను విద్య తో పాటుగా అన్ని రంగాల్లో ముందుండే విధంగాతీర్చిదిద్దే ఉద్దేశంతో దాదాపుగా 20 అంశాల పైన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు . రేపు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 13,14 విశ్వ భారతి పాఠశాలలో వేడుకలు జరుగుతాయని తెలిపారు.

# ఎన్‌టీపీసీ రామగుండంలో "మానసిక ఒత్తిడి నియంత్రణ సానుకూల ఆలోచన" శిక్షణ శిబిరం





జ్యోతి నగర్ ఎన్టిపిసి, నవంబర్ 11: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టీపీసీ ఉద్యోగుల శారీరకమానసిక ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధి కోసం సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. ఆ దిశగా రామగుండం యూనిట్‌లోని ఎంప్లాయీ డెవలప్‌మెంట్ సెంటర్ మిలీనియం హాల్లో రెండు రోజులపాటు జరిగిన సానుకూల దృక్పథం అనే అంశంపై శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈనెల 10 నుంచి 11 వరకు రెండు రోజుల పాటు ఒత్తిడి నియంత్రణ సానుకూల ఆలోచన పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయంకు చెందిన నిపుణులు ు డా. బి.కె. ఉమరాణి, బి.కె. రాజని, బి.కె. శోభ ు నిర్వహించారు. వారు మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతౌల్యం, మరియు సానుకూల ఆలోచన విధానంపై విలువైన సూచనలు అందించారు. నవంబర్ 10న ప్రత్యేకంగా విభాగాధిపతులు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి శ్రీ సి.కె. సమంత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ జీవనంలోని ప్రతి అంశంలో సమతౌల్యం చాలా అవసరమని, ప్రశాంతమైన మరియు సానుకూల మనసు వ్యక్తిగతంగా, వృత్తిపరంగా సుస్థిర విజయానికి మార్గం చూపుతుందని చెప్పారు. రెండు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో స్మార్ట్ మేనేజ్‌మెంట్, రైట్ థింకింగ్, వర్క్‌లైఫ్ బ్యాలెన్స్, హోలిస్టిక్ హెల్త్, ధ్యానం, కోప నియంత్రణ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఇంటరాక్టివ్ సెషన్లు, గైడెడ్ మెడిటేషన్ ద్వారా ఉద్యోగులు ఒత్తిడి తగ్గించుకునే మార్గాలు నేర్చుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఉద్యోగులు చురుకైన స్పందన ఇచ్చారు. కార్యక్రమం పట్ల వారు చూపిన ఆసక్తి, ఉత్సాహం ఎన్‌టీపీసీ రామగుండం సంస్థ ఉద్యోగుల శ్రేయస్సు, సానుకూల వాతావరణం, ఉత్పాదకత పట్ల చూపుతున్న కట్టుబాటును ప్రతిబింబించింది.

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 11

(అక్షరం న్యూస్) ఢిల్లీలో బాంబు పేలుళ్ల అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల దుశ్చర్యలకు నిరసనగాఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాలతో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల కు సంబంధించిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశామని ఎంతోమంది అమాయకులను పొట్టన పెట్టుకున్న దేశద్రోహులను పట్టుకొని శిక్షించాలని బాంబు పేలుల్లో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు దేశభద్రతను దెబ్బతీసే ప్రయత్నాలు ఎంత మాత్రం సహించరాదని ఈ నరం మేధానీ కి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టి కఠినం మైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు ఇటీవల దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి పెల్లిళ్లు వెనుక కుట్ర దాగి ఉందని భారతీయ జనతా పార్టీని మానసికంగా దెబ్బతీయాలనే ప్రయత్నం గా ఇది కనిపిస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఐకమత్యాన్ని దెబ్బ తీయాలని ప్రయత్నాలు విఫలమవుతాయని బిజెపి ఎప్పటికప్పుడు దేశభద్రత ప్రజల శాంతి ఐక్యత కోసం కట్టుబడి ఉంటుందని అన్నారు తీవ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంగర అనిల్,మండల ప్రధాన కార్యదర్శి పుల్ల సదయ్య గౌడ్,కొల్లూరి మధునయ్య,దేవిడి రజనీకర్ రెడ్డి,జంగం రాజు,కరెంగుల నవీన్,జనగామ సాయి కుమార్,శ్రీనివాస్,పురేళ్ల సారయ్య,తోటపెల్లి కుమారు,కొంగరి సునీల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు తోనే గ్రామాల అభివృద్ధి

●జిపి భవన పూజలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 11 అక్షరం న్యూస్:

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రామగిరి మండల ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. మంగళవారంపెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం కు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు. గ్రామానికి. ఈ. జి.. ఎస్. నిధుల నుండి నుండి ఇరవై లక్షలు, అలాగే ఎస్సి సబ్ ప్లాన్ నిధుల నుండి ఐదు లక్షలు డి ఎం ఎఫ్ట్ ఎఫ్ట్ నిధుల నుండి నుండి అంగన్వాడీ టు కు. 2 లక్షల రూపాయలు మంజూరు చేయించారని ఆమె అన్నారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు తమ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని, రానున్న రోజుల్లో గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని, ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుందిల్ల కృష్ణ పి ఆర్ ఏ ఈ ఏఈ మంగ వరలక్ష్మి, కార్యదర్శి ఆశీషియా నిషాథ్, గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాదగిరి రాజేశ్వర్ రావు, ఓదెలు, రాకేష్, అంజయ్య, రామచంద ర్ రావు, విజయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాంబు పేలుళ్ల నేపథ్యంలో అలర్ట్

●కమీషనరేట్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. మంగళవారం పరిధిలోని గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు నాకబంది నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తా లతో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వస్తువులను జాగిలాలతో సోదాలు చేశారు. ఈ తనిఖీ లలో డీసీపీ, ఏసీపీ లు, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు బాంబు స్క్వాడ్, జాగిలాల బృందం పాల్గొన్నారు.



## నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు గా ఎదగాలి

● ఎం ఈ ఓ యాదగిరి,సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కిరణ్,



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 11/అక్షరం న్యూస్

కల్వల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల,పాఠశాలలో,ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో,నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నాయి ముఖ్య అతిథి స్థానిక ఎంఈఓ యాదగిరి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి కిరణ్ క్రీడలు ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్యలో కూడా ముందుంటూ అనేక మార్పులు సంపాదించి ఉన్నత స్థానంలో ఉంటూ గురువులకు మీ తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకొస్తారని కొనియాడారు,అనంతరం ఎంఈఓ, ఎస్సై ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు,ఎంఈఓ మధ్యాహ్న భోజనం బాలికల హాస్టల్ సందర్శించి తగు సూచనలు ఇచ్చారు బాలికల హాస్టల్ లో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి మెనోచార్టు అందరికీ కనిపించేలా పెట్టాలి అని హాస్టల్ టేక్కేర్ మాకు తెలియపరిచారు.

## లయన్స్ క్లబ్ ప్రతినిధుల ప్రత్యేక సమావేశం

●పాల్గొన్న క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 11 అక్షరం న్యూస్:

కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ (320 జి) జిల్లా పరిధిలోని 92 లయన్స్ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా గవర్నర్ లయన్ కోదండ రాజు, సింహరాజు, ఫస్ట్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ మోర బద్రేశం, సెకండ్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ గుటక చంద్ర ప్రకాష్ , డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్స్ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, గాలిపెల్లి వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సమావేశంలో మాట్లాడుతూ,రేకుర్తి హాస్పిటల్ లో ఉచిత ఆపరేషన్ చేస్తూనే మెల్లకన్ను, రెటీనా మొదలకు శస్త్ర చికిత్సలను పేద ప్రజల అవసరాల దృష్ట్యా తక్కువ ఖర్చుతో అన్ని రకాల కంటి ఆపరేషన్లు అందిస్తూ రేకుర్తి కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అతిథులు అభినందించారు. ఈ సేవలను ప్రతి లయన్స్ క్లబ్ తమ ప్రాంత ప్రజలకు తెలియజేసి, కంటి సమస్యల పరిష్కారానికి సహకరించాలని వారు కోరారు. అలగే చైర్మన్ కొండ వేణుమూర్తి హాస్పిటల్ మొత్తం చూపిస్తూ, కంటి ఆపరేషన్ కోసం ఆసుపత్రిలోని ఉపయోగించే ఆధునిక మిషనరీ, టెక్నాలజీ వివరాలను చూపిస్తూ అవగాహన కల్పించారు

లయన్స్ క్లబ్ సెంటినరి కాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, రేకుర్తి కంటి ఆసుపత్రి ద్వారా ఇప్పటికే తమ ప్రాంతంలో 500 మందికి పైగా ప్రజలు కంటి ఆపరేషన్లు చేయించుకుని సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ శరణ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

● జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్- 11 అక్షరం న్యూస్‌బీ

విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు.

హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ పేర్కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందె శ్రీ అంతిమయాత్రలో రామగిరి మండల కళాకారులు

రామగిరి( పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 11 అక్షరం న్యూస్:

ప్రముఖ సాహితివేత్త ప్రజా కవి ప్రకృతి కవి సుప్రసిద్ధ కవి రచయిత తెలంగాణ మాతృ గీత రచయిత పద్మశ్రీ డాక్టర్ అందె శ్రీ సోమవారం గుండెపోటుతో మరణించారు. మంగళవారం అందె శ్రీ అంత్యక్రియలకు బయలుదేరి వెళ్లిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు దయ నర్సింగ్, కోంద్ర వెంకన్న గౌడ్ ఇల్లందుల మల్లేష్ గౌడ్, సానగొండ రవీందర్, జనగామ రాజనర్సు అంతిమయాత్రలో పాల్గొని అందె శ్రీ అమర్ రహే అని నినదించుకుటు, అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మైనార్టీ గురుకులాలు

- విద్యతోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యం
- మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యాకుబ్ పాషా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 11/అక్షరం న్యూస్: మైనార్టీల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా అన్నారు. భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాల యందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అతిథిగా హాజరై మాట్లాడుతూ..... మైనార్టీలను విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకుల పాఠశాలు, కళాశాలు 204 పైగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షల్లో సుమారు 40 మంది విద్యార్థులు మెడిసిన్ లో కన్వీనర్ కోటాలో సీట్లు సాధించారని, అదేవిధంగా అనేక మంది విద్యార్థులు ఇంజనీరింగ్ సీట్లు సైతం సాధించారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు 10 మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ యేడాది 15 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కళాశాలలు మంజూరు చేయగా అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బాలుర, ఖమ్మం జిల్లాకు బాలికలకు సిఓఈ కళాశాలలు మంజూరు కావడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు కూడా ప్రారంభం కానున్నాయని, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మైనార్టీ గురుకులాలలో నిష్టార్థులైన ఉపాధ్యాయ బృందం చే బోధన తరగతులు నిర్వహించడం జరుగుతుందని కావున మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవన్ మైనారిటీ నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతి గర్వించదగ్గ మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్

- దేశ యువత ఆజాద్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలీ టీపీసీసీ సభ్యులు : జేబి శౌరి
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆజాద్ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 11/అక్షరం న్యూస్: దేశ యువత ఆజాద్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలనీ టీపీసీసీ సభ్యులు జేబి శౌరి పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు జేబి శౌరి మాట్లాడుతూ ..జాతి గర్వించదగ్గ మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో మాత్రమే కాకుండా విద్యారంగ అభివృద్ధికి కూడా విశేష సేవలు అందించారని, ఆయన దూరదృష్టి ఫలితంగానే విద్యా విస్తరణకు పునాదులు వేశారని, దేశ యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ మహమూద్ ఖాన్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ఏలూరు కోటేశ్వరరావు, ఎన్.ఎస్.యుఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మైనారిటీ వైస్ చైర్మన్ ఎస్.కె కరీం పాషా, మైనార్టీ టౌన్ అధ్యక్షులు కాజా బక్స్, మైనార్టీ సెక్రటరీ ఎండి దావూద్, ఏఎస్జె అధ్యక్షులు ఎస్.కె కరీం ఖాద్రి, మబూబ్ ఖాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కే నిస్సార్, ఏలూరి రాందాస్ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ మోరే రమేష్, యువజన నాయకులు షేక్ నయీమ్ చిష్తి, షేక్ అబ్దుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

- పేద, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యకు అబుల్ కలాం ఆజాద్ మార్గం చూపారు జిల్లా కలెక్టర్ :జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ నవంబర్ 11/అక్షరం న్యూస్:

భారత రత్న, భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ జీవితంలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి, మైనార్టీల సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి హాజరై మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు అపారమని అన్నారు. ఆయన భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా విధానానికి పునాది వేయడంతో పాటు పేద, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యకు మార్గం చూపారని వివరించారు.

మౌలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, రచయిత, విద్యావేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం నేటికీ విద్యావేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశం మరియు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అర్హులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాన్ని అభివృద్ధి దిశగా నడిపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే, దానికి పునాది మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చూపిన విద్యా దార్శనికతేనని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు, బీసీ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఐడిఓసి అధికారులు, సిబ్బంది మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిశుభ్ర వాతావరణంలోనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది

- మెరుగైన వైద్య సేవల కోసం ఆధునీకరణ చర్యలు అవసరం జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం/ నవంబర్ 11/అక్షరం న్యూస్: జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆధునీకరణ చర్యలు అత్యవసరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన ఆధునీకరణ చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం, వైద్య పరికరాల అవసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆపరేషన్ థియేటర్ విభాగాన్ని పరిశీలించి, ఆధునీకరణ కోసం అవసరమైన అత్యాధునిక పరికరాలు, సాంకేతిక వినియోగం, ప్రస్తుత సదుపాయాల బలోపేతం వంటి అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్య సిబ్బందితో చర్చించారు. ఆసుపత్రి భవనం పైభాగంలో నీటి లీకేజ్ సమస్యను గమనించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిచి వెంటనే లీకేజీ నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన ప్రసూతి విభాగం, శిశు సంరక్షణ విభాగం, అత్యవసర వైద్య విభాగం, వార్డులను సందర్శించి పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, రోగుల సేవా ప్రమాణాలను పరిశీలించారు. అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆసుపత్రి ఆవరణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి

ఆసుపత్రి ఆవరణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రతలో నిర్లక్ష్యం చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి. పరిశుభ్ర వాతావరణంలోనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది," అని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా యూనిఫార్మ్‌లు ధరించాలని, అవసరమైతే వారందరికీ యూనిఫార్మ్‌లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్య సిబ్బంది నర్సుల కొరతను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆసుపత్రి (జీ జీ హెచ్) నుండి తాత్కాలికంగా నర్సులను నియమించడానికి అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న నర్స్ పోస్టులను భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కూడా తెలిపారు.ఇటీవల సిఎంఆర్ బృందం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అందిస్తున్న సేవలను ప్రశంసించిందని, ఈ విజయానికి కృషి చేసిన వైద్యులు, నర్సులు, పారిశుద్ధ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించి సన్మానించారు. జిల్లా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి ఆదర్శంగా నిలవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఆధునీకరణ దిశగా ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య విభాగాధికారులు, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించిన ఎస్సై



శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 11/అక్షరం న్యూస్ :-

శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న సముద్రాల రామచందర్ సాధారణ బదిలీలో గన్నేరువరం మండల పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు.మంగళవారం కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి,ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ సంపత్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలీ

- డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం సిపిఐ జిల్లా కార్యదర్శి : సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 11/అక్షరం న్యూస్: డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు కలసికట్టుగా కృషి చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం పేరిట కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, చుంచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి,సుజాత నగర్ మండల సిపిఐ కార్యదర్శి హనుమంత్ రావు తో కలిసి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వాడకంతో చాలా మంది యువత పెడదోవపడుతున్నారని, మత్తులో నేరాలు చేస్తూ జైలుకు వెళుతున్నారన్నారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు.

# హలో మాల.. చలో ఢిల్లీ! కరపత్రం ఆవిష్కరణ

- రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేయాలని పిలుపు.
- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్.



శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 11/అక్షరం న్యూస్ :- శంకరపట్నం అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడె శంకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. శంకర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన రాజ్యాంగ హక్కుల సాధన సభ పార్లమెంట్ స్ట్రీట్ జంతర్మంతర్ లో నిర్వహించే హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి మాల బాంధవులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు.భారత రాజ్యాంగాన్ని సనాతన పేరుతో మార్పు చేసేందుకు కొందరు మతోన్మాద శక్తులు కుట్రలు పగులుతున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడి ప్రయత్నం,హర్యానాలో ఐపీఎస్ ఆఫీసర్ పురన్ ను కులం పేరుతో వేధించి మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్లమెంటుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని దేశవ్యాప్తంగా మాల మహార్ మరియు అనుబంధ కులాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ 15 నుండి 25 శాతానికి పెంచాలని, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పగడ్బందీగా అమలు చేయాలని, న్యాయస్థానాల్లో రాజ్యసభలో రిజర్వేషన్లు పగడ్బందీగా అమలు చేయాలన్నారు.భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలన్నారు. బ్యాగరి,కాటికాపర్లకు జాతీయ స్థాయిలో గుర్తింపు అందించి కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు,మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగం కుమార్,నాయకులు గరిగె ప్రభాకర్,సుంకే నరేందర్,బక్కి రాజేంద్రప్రసాద్,మండల వివిధ గ్రామాల యూత్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చలికోట్లు పంపిణీ చేసిన తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 11 /అక్షరం న్యూస్ : భద్రాచలం ఎస్ సి బాలుర ఆనంద నిలయం హాస్టల్ విద్యార్థులకు భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు చలి కోట్లు, మంకీ కాప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. హాస్టల్లో సౌకర్యాలు ఒకప్పటి కంటే ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. హాస్టల్లో భోజన సదుపాయాలతో పాటు వారికి ఇచ్చే వస్తువులు కూడా నాణ్యతతో ఉన్నాయని అన్నారు. చలికాలం ప్రారంభానికి ముందే చలి కోట్లు మంకీ క్యాప్ లు అందించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, రెవెన్యూ డివిజనల్ అధికారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ప్రసాద్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు అందజేత



మద్నూర్ /నవంబర్ 11 (అక్షరం న్యూస్ - కామారెడ్డి) బాన్సువాడ మదీనా కాలనీ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా భారత దేశ మొదటి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మాజీ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు అక్బర్ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు పుస్తకాలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ,మన దేశ మొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలామ్ ఆజాద్ విద్యాభి వృద్ధి కోసం ఎంతో కృషి చారని పొగడారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా బాగా ఉన్నత చదువులు అభ్యసించి,తమ పేరు మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామజిక కార్యకర్త అక్బర్, సోహెల్ ఖాన్,అబ్దుల్ ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ కు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 11/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకురాష్ట్రమంత్రివర్గంలోచోటు దక్కాలని ఆకాంక్షిస్తూ ఎల్లారెడ్డి మార్కెట్ క మిటీ డైరెక్టర్లుమంగళవారం మెదక్ జిల్లాలో ని సుప్రసిద్ధ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారినిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారుఈ సందర్భంగా వారుమాట్లాడుతూఆలయంలో అమ్మవారి కి క్షీరాభిషేకం ప్రత్యేక అర్చనచేసిఎమ్మెల్యే మదన్ మోహన్‌కు మంత్రి పదవి రావాలని వేడుకున్నామన్నారుఈకార్యక్రమంలో ఏ ఎంసి డైరెక్టర్లు గంగారెడ్డి శంకరయ్య రవీందర్ రెడ్డి లక్ష్మణ్,ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

## సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 11/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిఫ్ కోర్టుఆవరణలోఇటీవల న్యాయ వాదిపట్టాపొందినశ్రీనివాస్ ను మంగళ వా రంఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా స న్మానించారుఈసందర్భంగాఎంఆర్పిఎస్ నాయకుడుకంతిపద్మారావు మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ మండలంలోని మారుమూల గ్రామమైన మాసన్ పల్లికి చెందిన శ్రీనివాస్ నిరుపేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో ఎల్ఎల్ బిచదివిన్యాయవాదిగాపట్టా పొం దడం అభినందనీయమన్నారుపట్టుదల ఉంటే పేదరికం చదువుకు ఆటంకం కాదని నిరూపించిపేదవిద్యార్థులకుఆదర్శంగానిలి చాడన్నారుగతంలో సర్పంచిగా గెలుపొంది ఊరికిఅనేక సేవలు అందించారని అదేతరహాలో న్యాయవాదిగాఅన్నివర్గాల పేదలకు ఉత్తమసేవలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలోమానేయ్యబాబుఆగమ య్య పరువయ్య తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట పట్టణంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 11/అక్షరం న్యూస్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని తేదీ17-11-2025 సోమవారం రోజున నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం కన్వీనర్ బచ్చు శివకుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు స్థలాన్ని పరిశీలించి తగు ఏర్పాట్లు చేసే విధంగా కార్యక్రమం శోభాభిమానంగా ఉండాలని అతి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, పొనగంటి రవికుమార్(పి జె ఆర్) ముష్కే వీర రాజు, గందె రఘు ,పాకాల రవీందర్ రెడ్డి, యమసాని సురేష్, కొండ్ల పాపయ్య, కైలాస కోటి గణేష్, ఆరెల్లి శ్రీనివాస్, ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లారీలకొరతతో కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం బస్తాలు

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న లారీ కాంట్రాక్టర్లు
- స్పందించని సంబంధితఅధికారులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్11/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసా య పరపతిసంఘంపరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరతతో తూకం వేసిన ధాన్యంబస్తాలు ఎక్కడికక్కడే నిలిచి పోతున్నాయిదీనితోరైతులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు లారీకాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యంతోసరైనసమయానికికొనుగోలు కేం ద్రాలకు లారీలు రాకపోవడంతోశివనగర్ కొ నుగోలుకేంద్రంలో1200బస్తాలు లక్ష్మాపూర్ లో 950 బస్తాలు అడవిలింగాలలో 850 బ స్తాలు మీసాన్ పల్లిలో1300 బస్తాలు ఎక్కడి సంచులు అక్కడే నిలిచిపోయాయి దీనికి తోడు రైస్ మిల్లర్లు తమ ఇష్టానుసారంగా రై తులకు మ్యాచర్ పేరిటకొర్రీలువిధిస్తూ రైస్ మిల్లులలో లారీలుసమయానికిఖాళీ చేసు కోవడంలేదు దీనివల్ల మూడునాలుగు రో జులకు ఒకలారీవస్తుండడంతో రైతులు కొ నుగోలు కేంద్రంలోధాన్యం బస్తాల వద్ద రాత్రి పగలుపడికాపులు కాస్తున్నారు సంబంధిత అధికారులు వెంటనే లారీ కాంట్రాక్టర్ పై చర్య లుతీసుకుని వెంటనేలారీలు కొనుగోలు కేం ద్రాలకు వచ్చేవిధంగా ఏర్పాట్లు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారుఇట్టి విషయ మై రైతులుసొసైటీకార్యదర్శి విశ్వనాథంను సంప్రదించగాసంబంధితఅధికారులతో మా ట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇ చ్చారు

## విశ్రాంతి ఉద్యోగులు నిరసన



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సమస్యల పై అనేకసార్లు ధర్నాలు, నిరసన లు చేసినను , పెండింగ్ డి. ఏ లు, పి. ఆర్.సి నీ అమలు చేయక పోవడం, రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం , హెల్త్ కార్డ్ లు మంజూరు చేయక పోవడం పట్ల మాకు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది. ఆ కారణంగా ఈ రోజున రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టి , సబ్ కలెక్టర్కి మెమో రాండమ్ ఇవ్వనైనది. ఈ కార్యక్రమం లో ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు చల్ల గుళ్ళ నాగేశ్వర రావు, రాజబాబు,సుబ్బయ్య, వెంకటేశ్వర రావు, సుబ్రమణ్యం, నరసింహారావు, అలివేలు రామ్ మోహన్ రావు లు పాల్గొన్నారు.

## భక్తి స్ఫూర్తితో 'జై శ్రీరామ్' ఇటుకల తయారీకి కలెక్టర్ ప్రత్యేక చర్యలు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ : భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానంలో లి"జై శ్రీరామ్లి" అచ్చుతో ఇటుకలను తయారు చేయుటకు అవసరమైన ప్రత్యేక మోల్డ్‌లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, బెంగళూరులో ప్రత్యేకంగా తయారు చేయించి దేవస్థానం కు చేర్చడం జరిగింది. సంబంధిత సి ఎస్ ఈ బి మిషన్‌ను కలెక్టర్ మంగళవారం భద్రాచలం పర్యటనలో భాగంగా ప్రత్యక్షంగా పరిశీలించారు.భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్ అచ్చు ఉన్న ఇటుకలను తయారు చేయే విధంగా కార్యాచరణను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సూచనలను కలెక్టర్ ఈవో భద్రాచలం మరియు ఆలయ సిబ్బందికి అందించారు.

## కారుణ్య అనాధాశ్రమంలో అన్నదానం

- పిల్లలకు దుప్పట్ల పంపిణీ చేసిన పూనెం కృష్ణ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / నవంబర్ 11/ అక్షరం న్యూస్ : పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ లోనీలో కారుణ్య అనాధాశ్రమంలో ఆదివాసి నాయకులు పూనెం కృష్ణ మనుమరాలు వేదాన్ని 3వ పుట్టిన రోజు సందర్భంగా అనాథ పిల్లలకు దుప్పట్లు చేశారు. అనంతరం పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పూనెం కృష్ణ మాట్లాడుతూ... పిల్లలు భగవంతుని స్వరూపం అని అన్నారు. పిల్లల మధ్య తన మనవరాలు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ఆదివాసి సమితి నాయకులు, అడ్వకేట్ పాయం రవి వర్మ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ కొప్పుల మురళి, కిరణ్ ఫ్లెక్స్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్, అడ్వకేట్ విజ్జిగిరి రవి తేజ, సీనియర్ ఫోటో గ్రాఫర్ బాబాజీ, కారుణ్య ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు.. బండి సంజయ్ చేయూత

- **12,292 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు**
- **బిజెపి నాయకులు పవన్ రెడ్డి**



కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 11/అక్షరం న్యూస్:

కేంద్ర సహాయక మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ తన జీతం డబ్బులను పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుకు కోసం ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు చెక్కు ద్వారా అందజేసినట్లు, ఇల్లందకుంట మండల బిజెపి నాయకులు మట్ట పవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో చదువుతున్న 12,292మందికి విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు మంత్రి బండి సంజయ్ తమ జీతం డబ్బులను చెక్కు ద్వారా అందజేసినట్లు తెలిపారు. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు సైతం సైకిలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు, రాబోయే సంవత్సరంలో కూడా మోడీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు. చదువుతున్న ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారన్నారు.రాబోయే సంవత్సరంలో కూడా మోడీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి ఆరవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు, చదువుతున్న ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి మట్ట పవన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా దొంత రమేష్ జన్మదిన వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 11/అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ కోఆర్డినేటర్ దొంత రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి హాజరై మాట్లాడుతూ దొంత రమేష్ పేద ప్రజల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మరిన్ని ఉన్నతమైన పదవులు ఆశించారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న ,ఎలగందుల స్వరూప శ్రీహరి ,పిట్టల శ్వేత రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్, రామచంద్రం, టి రాజు, సందీప్, మహేందర్, రమేష్ , మధుకర్ , శ్రీకాంత్ ,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 11/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయంలో విగ్రహస్థాపన చేసుకున్న సందర్భంగా తెలంగాణ తొలి సమాధిపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారికి ఆలయ అర్చకులు పాడి శెట్టి రవీక చారి ఆచార్యులు , ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతోగణ స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీసుకొని స్వామివారి ఆశీర్వాదాన్ని పొందినారు. అనంతరం సిరికొండ మధుసూదన చారి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర గురించి మాట్లాడుతూ భవిష్యత్తు కాలజ్ఞానం చెప్పిన ప్రకారం ఈ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు పుట్టిన దగ్గర నుంచి ఆయన జీవ సమాధి అయ్యేవరకు ఆయన చేసిన గొప్ప పనుల గురించి ఆయన మాట్లాడిన మాటల గురించి ఆయన చూపించిన మహిమల గురించి వారు ఎంతో గొప్పగా వివరించారు. జమ్మికుంటపట్టణ ప్రజలు భక్తులుఅందరూ స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమికసహకార సంఘాల రాష్ట్ర కోశాధికారి. కాసుల కిరణ్ కుమార్ చారి,మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, గౌరవ అధ్యక్షులు ఉప్పుల భాస్కరాచారి,ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకారపు రమేష్, ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సూరాచారి, కోశాధికారి కందారపు రాజేష్ ఉపాధ్యక్షులు బొజ్జ వేణు జూపాక శ్రీనివాస్ శ్రీరామోజు మహేందర్ నపుల శ్రీనివాస్ కటుకోజ్వల సదానందం మావిడోడు నిరంజన్ చారి వంగల సాంబమూర్తి మునిగంటి వెంకటేశ్వర్లు కటుకోజ్వల మహేందర్ వడ్లూరి రాజమౌళి ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఎన్టిపిసికి తగిన బుద్ధి చెప్తాం..

- **దేవత విగ్రహాలు లభించినప్పుడు బహిర్గతం చేయాలి...**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11, పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

ఎన్టిపిసి నిర్మాణం కోసం వేలాది ఎకరాల భూములు ఇచ్చిన ఇక్కడి ప్రజలకు ఎన్టీపీసీ యాజమాన్యం తవ్వకాలలో బయటపడుతున్న దేవత విగ్రహాలను బహిర్గతం చేయడం లేదని విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆరోపించారు. మంగళవారం ఎన్టిపిసి ఎన్టి క్రాస్ రోడ్ లో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఎన్టీపీసీ సోలార్ పవర్ ప్లాంట్ సమీపంలో నీటి నిల్వ కోసం నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో ఒక పురాతన అమ్మవారి విగ్రహం బయటపడింది. అయితే ఆ విగ్రహాన్ని గుర్తించినప్పటికీ, ఎన్టీపీసీ అధికారులు మరియు కాంట్రాక్టర్లు హిందూ మనోభావాలను పక్కనబెట్టి, సంబంధిత జిల్లా కలెక్టర్, రెవెన్యూ లేదా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా స్వయంగా తరలించడం సరైంది కాదని వారు అన్నారు.

ఈ విషయంపై హిందూ ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ ః "పురాతన అమ్మవారి విగ్రహాన్ని తగిన గౌరవంతో తిరిగి స్థాపించి, భవ్యమైన దేవాలయాన్ని నిర్మించాలి. గతంలో కూడా ఇలాంటి విగ్రహాలు మాయమైన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తుచేసుకుంటూ, తిరిగి అలాంటి పరిస్థితులు పునరావృతమైతే ఉద్యమం చేపడతాం" అని హెచ్చరించారు. చల్లపల్లి శివారులో గుంటల స్థలం ఇవ్వాలని అక్కడ మంచి దేవాలయం నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక నాయకులు ఇస్సంపెల్లి వెంకన్న, కందుల సంధ్యారాణి ఎం. సమ్మన్న, తన్నీరు రాకేష్, కాంతాల సంతోష్ రెడ్డి, అవాడ శ్రీకాంత్, ఈదుమారి వెంకటేష్, మేకల సదానందం, గాండ్ల ధర్మపురి, , కొండపర్తి సంజీవ్కుమార్, మిట్టపల్లి సతీష్, ఈదునూరి చిరంజీవి, ఆరెందుల రవీందర్, పల్లె వంశీ, హనుమాండ్ల వెంకటేష్, సాహు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి మైనారిటీ పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 11/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాలలో మంగళవారం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జ యంతినిపురస్కరించుకునిజాతీయ విద్యా దినోత్సవం మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారుపాఠశాల ప్రిన్సిప ల్ మహమ్మద్ రఫత్ స్థానిక ఎంపీడీవో తా హేరాబేగం మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఎంపీ ఓ ప్రకాష్ మాజీ జెడ్పిటిసి గయాజూద్దీన్ అబ్దుల్ రజాక్ లతో కలిసి మౌలానాఅబుల్ కలాం ఆజాద్ చిత్రపటాని కి పూలమాలలు వేసిఘనంగా నివాళుల ర్పించారుఈసందర్భంగామాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మౌలానాఅబుల్ క లాంఆజాద్ పాత్ర సమాజంలోవిద్య యొ క్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిం చారు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగంచేసుకుంటూకష్టపడి ఇష్టం గా చదువుతూఉన్నతశిఖరాలకు ఎదగా లని సూచించారు పాఠశాలలో ఉత్తమ సేవ లుఅందించిన పలువురు బోధన బోధనేత ర సిబ్బందిని సన్మానించారు సమ్మేటివ్ పరీ క్షల్లోఅత్యధికమార్కులుసాధించిన విద్యా ర్థులకుబహుమతులనుఅందించారు కార్య క్రమంలోభాగంగావిద్యార్థులుసాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు ఈకార్యక్రమంలోమైనార్టీనాయకులుసయ్య ద్ మీర్ మొహమ్మద్ గౌస్ అలీఉపాధ్యా యులు బాలరాజ్ మంజూర్ ఖాన్ ప్రవీణ్ ఖాజానబి పాల్గొన్నారు

## మానవ మనుగడకు టెర్రరిజం పెనుప్రమాదం

- **ఉగ్రవాదంపై ప్రభుత్వం ఉక్కుపాదాన్ని మోపాలి..**
- **ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..**




పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్11: అక్షరం న్యూస్

ఉగ్రవాదం యే రూపంలో ఉన్నా కూకటివేళ్ళతో పెకిలించాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఇస్లామిక్ టెర్రరిస్టులు జరిపిన కారుబాంబు దాడిలో మరణించిన భారతీయులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, మానవ మనుగడకు టెర్రరిజం పెనుప్రమాదమని పేర్కొన్నారు. జాతీయవాద్య ఇలాంటి ఘటనలను ఖండిస్తోందని, పోలీసు శాఖ ఎప్పటికప్పుడు అసాంఘిక శక్తులపై కన్నేసి ఉంచుతోందని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదాన్ని మోపాలని, కేంద్రప్రభుత్వం టెర్రరిస్టులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. దేశంలో ఉన్న అంతర్గత ఉగ్రవాదుల ఏరివేతను వేగవంతం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు అమరవీరుల స్థూపం నుండి శాంతిర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెళ్లి మల్లేష్, ముద్దసాని సమ్మయ్య, ప్రసాద్, శీలారపు కిషన్, తిరుపతి యాదవ్, లైసెట్టి రాజు, కళ్యాన్, తిరుపతి, శ్రీనివాస్, మల్లేష్, రేవెళ్ళి తిరుపతి, గుర్రం వంశీ, షకీల్, అంజి, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, జంగ సంపత్, రాజేందర్, అవునూరి సంపత్, మారుపాక అంజి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 11/ అక్షరంన్యూస్:

లింగంపేట మండలకేంద్రం లోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళా శాలలో మంగళవారంజాతీయ విద్యాదినో త్సవాన్నిఘనంగానిర్వహించారు నవంబర్ 11న భారతతొలివిద్యాశాఖమంత్రి అబుల్ కలాంఆజాద్ జన్మదినసందర్భంగా కళాశా ల ప్రిన్సిపల్ మధుసూదన్ రావు మౌలానా అబుల్ కలాంఆజాద్ చిత్రపటానికి పూల మాలవేసిఘనంగానివాళులుఅర్పించారుఈ సందర్భంగా మాట్లాడుతూ మౌలానా అ బుల్ కలాం ఆజాద్ భారతదేశానికి అందిం చిన సేవలు మరువలేనివని అన్నారు స్వా తంత్రసమరయోధుడుగా భారతతొలివి ద్యా శాఖమంత్రిగా తొలి ఉపరాష్ట్రపతిగా ఆయన దేశానికి సమర్థవంతంగా తనసేవ లను అందించారని కొనియాడారు ప్రతి ఒ క్కరు విద్యార్థిదశ నుంచే అబుల్ కలాం ఆ జాద్ నుఆదర్శంగాతీసుకొనిఉన్నత స్థాయి కిఎదగాలనిఅన్నారుఈకార్యక్రమంలోకళా శాలప్రిన్సిపల్ మధుసూదన్ రావ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నలరాజు మండల మైనారిటీఅధ్యక్షుడుఅఫ్రోజ్ మాజీమండ లమైనారిటీఅధ్యక్షుడుఅర్షద్ తదితరులు కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## మునిసిపల్ సిబ్బందికి ఉచిత వైద్య సేవలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 11/ అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సి పల్ కమిషనర్ మహేష్ సమక్షంలో మంగళ వారం మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలునిర్వహించారుఉచితవైద్యశిబిరా న్నిఎల్లారెడ్డిప్రభుత్వఆసుపత్రి వైద్య బృం దం సేవ సంఘం సంయుక్తంగా76 మంది కివైద్యపరీక్షలునిర్వహించిమందులు పంపి ణీ చేశారు అనంతరంమున్సిపల్ కమిషన ర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యమేపురపాలక వ్యవస్థకు బలమని అన్నారు ప్రతి ఉద్యోగి ఆరోగ్యవంతుడిగా ఉంటేనేప్రజాసేవ మరింత సమర్థవంతంగా సా గుతుందన్నారు ఈ తరహా వైద్యశిబిరాలను నిరంతరంఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధంచేసినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ గోపాల్ సేవా సంఘం ని ర్వాహకులు సాయికిరణ్ సవిత,మేనేజర్ వాసంతి బిల్ కలెక్టర్లు వార్డ్ ఆఫీసర్లు వాట ర్ మెన్ ఉపారిశుద్ధ కార్మికులుతదితరులు పాల్గొన్నారు

## అప్పుల భాదతో వ్యక్తి ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 11:

అప్పుల భాదతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఖిలాషాపూర్ లో మంగళవారం చోటు చేసుకుంది. శాగ ఎల్లయ్య(55) అప్పుల భాదతో తీవ్ర మనస్థాపానికి గురై గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కవి అంత్యక్రియలో పాల్గొని పాడే మోసిన సీఎంకు కృతజ్ఞతలు గుండేటి



ఓదెల పెద్దపల్లి నవంబర్ 11(అక్షరం న్యూస్)

మంగళవారం హైదరాబాదులో కవి రచయిత సీనియర్ ఉద్యమకారుడు తెలంగాణ గీతాన్ని రచించిన కవి రచయిత అందెశ్రీ మృతి చెందిన విషయం తెలిసిందే మంగళవారం అంత్యక్రియలు పాల్గొని ప్యాడే మోసిన తెలంగాణ సీఎం ఎన్వల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు తెలంగాణ ప్రజలు కవులు కళాకారులు ఉద్యమకారులు అందరు కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి మనోధైర్యం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి పాడేమోసి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి తెలంగాణ సమాజం కోసం పనిచేసిన సేవలు వెల కట్టలేనివి అందుకే ఉద్యమకారులను గుర్తించడానికి ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాన్ని చేర్చడం జరిగింది గతంలో ఏ ఉద్యమకారుడు చనిపోయిన ఏ సీఎం పట్టించుకున్న పాపాన పోలేదు ముఖ్యమంత్రి ఆ కవి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఉద్యమకారుల పోరాటాల వల్లనే తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కందులసదాశివ్, కుంచం మల్లయ్య కర్ర లక్ష్మారెడ్డి,పల్లపు కొమురయ్య బొమ్మ కంటిరవి,దేవుడి రాజిరెడ్డి,బండారి చంద్రయ్య,కనుకుంట్ల కనకయ్య, కలవని మహేష్ , మేరాశంకరయ్య, కర్కమోహన్ రెడ్డి, సదాకర్ రెడ్డి, గాజుల శివ శంకర్ , తుంగాని అశోక్, తదితరులు పాల్గొన్నారు

## మత్తడి నీటికి ద్వంసమైన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 11:

మండలంలోని ఇబ్రహీంపూర్ చెరువు మత్తడి వద్ద ద్వంసమైన రోడ్డు తాత్కాలిక మరమ్మతులకు సత్వర చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఇబ్రహీంపూర్ చెరువు మత్తడి వద్ద ద్వంసమైన రోడ్డును ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో చెరువు మత్తడి వద్ద శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహా, నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి. శివరాత్రి వెంకటేష్, లక్ష్మారెడ్డి, పోకల శ్రీనివాస్, మేడిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ పక్కన లభించిన దుర్గాదేవి విగ్రహం శాలపల్లికి తరలింపు

- **గ్రామస్తులకు విశ్వహిందూ పరిషత్ సభ్యులకు నచ్చచెప్పిన ఎన్టిపిసి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రాజీవ్ రహదారి బిగేట్ ముందు ఉన్న పది మెగావాట్ల సోలార్ పవర్ స్టేషన్లో తవ్వకాలు జరుపుతుండగా లభించిన దుర్గాదేవి విగ్రహాన్ని సోమవారం బీజేపీ శ్రేణులు విశ్వహిందూ పరిషత్ హిందూ వాహిని కార్యకర్తలు ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అయితే మంగళవారం ఉదయం ఎన్టిపిసి అధికారుల సంఘటన స్థలానికి చేరుకుని విగ్రహాన్ని తరలించే కార్యక్రమం చేపట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న సమీపంలోని శాలపల్లి గ్రామస్తులు వచ్చి ఇదే విగ్రహాన్ని తమ ఊరి పొలిమేరలోకి తీసుకెళ్తామని తెలియజేశారు. అయితే విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు కొందరు విగ్రహాన్ని తరలించకూడదని ఇక్కడే గుడి నిర్మించాలని డిమాండ్ చేశారు. విగ్రహం తరలించకూడదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఇక్కడ పెద్ద ఎత్తున జనం రాజీవ్ రహదారి వద్దకు చేరుకున్నారు. పవర్ ప్లాంట్ పక్కన ప్రమాదం ఉంటుందని ఆ అధికారులు ఏ జీఎం హెచ్ ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ నచ్చచెప్పారు. సాలపల్లి శివారులో ఎన్టిపిసి స్థలంలోనే నిర్మించుకోవాలని అక్కడ తమ గుడి కూడా తగ్గించడానికి సహకరిస్తామని చెప్పారు. దీంతో గ్రామస్తులు ఆటోలో దేవి విగ్రహాన్ని తరలించారు. అక్కడ దుర్గా దేవిక మండపంలో విగ్రహాన్ని ప్రతిష్టిచ్చి పూజలు నిర్వహించారు. విగ్రహం తరలిస్తుండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ సిబ్బంది పెద్ద ఎత్తున మోహరించారు. వెంటనే అక్కడ ప్రహరి గోడ నిర్మించారు. మొత్తానికి ప్రశాంతంగా విగ్రహ తరలింపు కార్యక్రమం జరిగింది.



## నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 11 నవంబర్ 2025 నాటికి 7890 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు
- చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తాం
- రైతులు అనవసర ఆందోళన చెందవద్దు
- ధాన్యం కొనుగోలు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -11 అక్షరం న్యూస్

నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 సంబంధించి 333 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నవంబర్ 11 నాటికి 1140 మంది రైతుల నుంచి 18 కోట్ల 85 లక్షల రూపాయల విలువ గల 7890 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 7461 మెట్రిక్ టన్నులు రైస్ మిల్లులకు తరలించి, 470 మంది రైతులకు 3073 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి ఏడు కోట్ల 34 లక్షలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు 14 లక్షల 76 వేల గని బ్యాగులు పంపిణీ చేశామని , గోడౌన్ వద్ద మరో 22 లక్షల 53 వేల గని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని ఎక్కడ ఎటువంటి కొరత లేదని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి కావద్దని ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ఉగ్రవాదం దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి.. హిందూ సంఘాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా, ఉగ్రవాదం మెడలు వంచి భూస్థాపితం చేస్తాం అని నిన్నటి ఢిల్లీ బాంబ్ బ్లాస్టింగ్ ఘటన నేపథ్యంలో తీవ్రస్థాయిలో ఉగ్రవాదంపై కన్నెర్ర చేశారు రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి.ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ చౌరస్తాలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ మారణకాండతో, బాంబు దాడులతో, అల్లర్లతో దేశ అభివృద్ధిని అడ్డుకోలేరు అని అన్నారు.ముష్కరుల ప్రతి కుట్రను మోడీ ప్రభుత్వం తిప్పి కొడుతుంది అని అన్నారు. దాడులతో దేశ స్థైర్యాన్ని దెబ్బతీయలేరు అని అన్నారు. పిరికిపంద చర్యలు చేపడుతూ అల్లర్లకు ఆద్యం పోస్తూ, దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా చేస్తున్న ఉగ్రమూకల భరతం శాశ్వతంగా పట్టే రోజులు దగ్గర పడుతున్నాయని అన్నారు.ఢిల్లీ బాంబు దాడి దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది అని ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు అలాగే సంఘటనలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి అని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో గాండ్ల ధర్మపురి,ఎన్టిపిసి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, ఇదునూరి చిరంజీవి, చిలువేరు అంజి, లింగరాజు, ఈదునూరి శ్రీకాంత్, సాహూ సంతోష్, కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, శివ ఓర్చు, రమేష్, సాయి, కందుకూరి సతీష్, వెంకటేష్, సంపత్, జి శ్రీధర్, మిట్టపల్లి రవి గౌడ్, మేకల నారాయణ, మంథని శివకుమార్, పల్లికొండ తిరుపతి, రాకేష్, సంతోష్, నల్లి నరేష్, ఈదునూరీ శంకర్, పల్లికొండ నర్సింగ్ ,మేకల సదానందం, తోట రవి, మందపల్లి శ్రీకాంత్, కుందారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ ఎస్.ఈ గా బాధ్యతలు స్వీకరించిన జి.వి.కిరణ్ ను సన్మానించి : ముత్యాల రాంబాబు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 11/ అక్షరం న్యూస్:

కేటీపీఎస్ 7వ దశ ఎస్ ఈ/ఓ అండ్ ఎం గా పదవి భాధ్యతలు స్వీకరించిన జీ.వి.కిరణ్ కుమార్ ను టిఆర్.వికె.ఎస్ జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు, జెన్కో అసిస్టెంట్ సెక్రటరీస్ ఎం.డి.అమీన్, ఎస్.కే. మల్సూర్, కె.బిక్షపతి, రీజనల్ కోశాధికారి అచ్చ కోటిలింగం, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారందాసు వెంకటేశ్వర్లు, రీజినల్ నాయకులు మార్గం వెంకటేశ్వర్లు, దుంపటి శ్రీను , ఎస్.సత్యం, సురేష్, భవాని రమేష్, రాఘవ ఆర్టిజన్ నాయకులు భరద్వాజ్, పోతురాజు,దుర్గ ప్రసాద్, పౌలు తదితరులు పాల్గొన్నారు .



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609